ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 30.08.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. యువశక్తి సరైన పంధాలో ప్రయాణిస్తేనే దేశాభివృద్ధి వేగవంతమవుతుందని, నషాముక్త్ యువ వికసిత్ భారత్ సాకారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలకు మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా పిలుపునిచ్చారు.

2. మహిళలు ఆత్మ విశ్వాసంతో, సాధికారతతో వివిధ రంగాలలో గుణాత్మకమైన ప్రగతిని సాధిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

3. ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు రాష్ట్ర ప్రభుత్వం ధారాదత్తం చేస్తుండడం పట్ల మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు అభ్యంతరం వ్యక్తం చేశారు.

4. అల్పపీడన ద్రోణి వల్ల రాష్ట్రంలో రాగల 24 గంటల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**PM - MANN KI BAAT**

యువత దేశానికి మానవ వనరు. యువశక్తి సరైన పద్ధతిలో ప్రయాణిస్తే దేశాభావృద్ధి వేగవంతమవుతుందని, యువత వ్యసనాలకు బానిసైతే కుటుంబంతో పాటు దేశ భవిష్యత్తు పైన ప్రతికూల ప్రభావం పడుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు మన్ కీ బాత్ 137వ సంచికలో ఆకాశవాణి ద్వారా తన మనో భావాలను దేశ ప్రజలతో పంచుకున్నారు. నషా ముక్త్ యువ కార్యక్రమం వికసిత్ భారత్ లో కీలక భూమిక

పోషిస్తుందన్నారు. యువతను డ్రగ్స్ కు దూరంగా ఉంచేలా అవగాహన కల్పించడంలో సోషల్ మీడియా, కంటెంట్ క్రియేటర్లు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**PM-ON-DRUG-FREE-YOUTH**

హర్ ఘర్ తిరంగా  అభియాన్  స్ఫూర్తితో దేశ  వ్యాప్తంగా సుమారు 8 కోట్ల మంది పౌరులు జాతీయ జెండాతో సెల్ఫీ ఫోటోలు షేర్ చేశారని , ఇది ప్రజల దేశభక్తికి నిదర్శనమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఈ సంవత్సరానికి మరింత ప్రత్యేకతను ఆపాదించిందని ఆయన అన్నారు. ఈ సంవత్సరం సూర్యపథ త్రివర్ణ పతాకం ద్వారా మన జాతీయ పతాక ప్రత్యేకత ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పడానికి వీలు కలిగిందన్నారు.

**PM-ON-TIRANGA-YATRA**

మహిళా సాధికారత అంటే కేవలం మహిళలు ఉద్యోగం పొందడం మాత్రమే కాదు. ఆ కుటుంబ ఆత్మగౌరవం కూడా ప్రతిబింబిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఒక మహిళ ఆర్థికంగా ఎదిగితే ఆ ప్రభావం కుటుంబంపై సానుకూలంగా ఉంటుందని, వారి వల్ల ఆయా కుటుంబాల జీవనప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీఎం స్వనీధి ద్వారా ఆర్థిక సాధికారత పొందిన పలువురి మహిళల విజయగాధలను ఈరోజు మన్ కీ బాత్ లో ప్రధానమంత్రి ప్రస్తావించారు.

**PM-ON-SVANIDHI-YOJNA**

స్వచ్ఛత అంటే కేవలం చెత్తను తొలగించడం మాత్రమే కాదు ఒక ప్రాంత గుర్తింపును మార్చే సామాజిక శక్తి అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.  స్వచ్ఛ భారత్ ప్రభుత్వ కార్యక్రమం నుంచి ప్రజా ఉద్యమంగా పరివర్తనం చెందడం పట్ల మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ లోని పట్వాయి గ్రామం, అలాగే అమర్నాథ్ యాత్రకు సంబంధించిన అంశాలను ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

**PM-ON-CLEANLINESS**

మారుతున్న వినియోగదారుల అభిరుచిని గుర్తించి రైతులు వ్యవసాయంలో వినూత్నమైన మార్పులను తీసుకురావాలని, మార్కెట్ డిమాండ్ ఉన్న ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి

సారించడం ద్వారా వారికి కొత్త అవకాశాలు లభిస్తాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని కడపలో అవకాడో పంట సాగు చేస్తున్న రైతు వరదరాజును మోదీ ప్రశంసించారు. కొత్త పంటను ఎంచుకుని, మార్కెట్ తో నేరుగా అనుసంధానమైన వరదరాజుతో పాటు పలువురు ఆదర్శ రైతుల విజయ ప్రస్థానాన్ని ప్రధానమంత్రి ప్రశంసించారు.

**MKB—AVACADO**

**NSD**

**హరీశ్‌రావు**

ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం వెంటనే నిలిపివేయాలని మాజీ మంత్రి , బీఆర్ఎస్ నేత హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాశారు. హైదరాబాద్ లోని ఆజామాబాద్ 500 కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కేవలం 87 కోట్ల రూపాయలకే కేటాయించడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. అదే మొత్తాన్ని ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్‌ఫెడ్ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ.. ప్రైవేట్ వ్యక్తులకే ఇస్తున్నారని లేఖలో ఆరోపించారు.

డెస్క్

**వాతావరణం**

అల్పపీడన ద్రోణి వల్ల రాష్ట్రంలో రాగల 24 గంటల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఉమ్మడి మెదక్, ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి ఆదిలాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

డెస్క్